


ఎగిరిపోతున్నాడు. గబుక్కున వెనక్కు తిరిగి మళ్ళీ మూతి మాత్రం ముందుకు తిప్పి తుపుక్కున ఉమ్మాడు!

కోపమొస్తే మనిషి మనిషిని తన్నడం సహజం... లేకుంటే — కాండ్రి ఉమ్మడమూ సహజం! పని పాటల్లో మోరకేస్తే పశు ప్రాయుడయిన మనిషి —పశువును కూడా తన్నడం సహజం. లేదా కాండ్రించి ఉమ్మడమూ నైజం!

అయితే అతడు తన్నింది మనిషిని కాదు. కాండ్రించి ఉమ్మింది మనిషి మీద కాదు. పశువు మీద అసలే కాదు!

అల్లంత దవ్వులో నిలబడి ఆ దృశ్యాన్ని చూచి ఆశ్చర్యంలో పడి లేచే సరికి అతడు పరుగు నడకగా ఆ గనిమల మీంద పడి పోతున్నాడు. నాకు మరింత ఆశ్చర్యం వేసింది. అతని వెంట పడ్డాను అతనిది నడక! నాది పరుగు!

పారితున్న వాడిని పట్టుకోవడాని కన్నట్టుగానో, లేదు — వెంటబడి ఎవరో తరుముతున్నట్టుగానో ఉంది — అతడి తత్తరపాటు గమనిస్తుంటే!

రాయలసీమలో రైతు చేతికింది పొలాలు ఒక్క ఎకరం ఏక చదరంగా ఉండడమంటే ఎంతో అరుదు. మిట్ట పల్లాలు — ఎగుడు దిగుళ్ళు — ఏటవాలు తలాలు — ఎక్కడికక్కడికి ఎంతెంత మాత్రం చదర కట్టుగా ఉంటే — అంతంత వరకు నాలుగు గనిమలు పోసి 'కయ్య' అని వ్యవహరిస్తారు. చాకలి ఉతికిన బట్టల్ని ఒక కోక పక్క పంచను తువాలును తువాలు పక్కన దుప్పటిని ఆర వేసి నట్టుంది ఆ కయ్యల్ని చూస్తుంటే! — కయ్య కయ్యకు మధ్య గనిమ ఉంటుంది. అది ఉంటె మహా ఒక వేలెడు లావుంటుంది. ఆ గనిమ మీది నడక సర్కస్సులో కమ్మి మీది నడకలా ఉంటుంది.

అతడు నడుస్తున్న వూపులో తడి గనిమలమీందు కాళ్ళు తడబడుతున్నాయి. తడబడిన కాళ్ళు జారుతున్నాయి. కాలుజారేసరికి బోర్లగిల పడినట్లువడి చేతులు మోపు మీద నిల దొక్కుకుంటున్నాడు. మళ్ళీ లేస్తున్నాడు. తిరిగి మళ్ళీ చూడకుండా ముందుకు పోగిపోతున్నాడు.

అతని కంట బడకుండా నే నాతని వెంటబడ్డాను!

పరుగుదూరంలో ఒక బావి. ఆ బావి దగ్గర నిలబడ్డాడు. ఎడమకాలి చెప్పును కుడిచేతికి తీసుకొన్నాడు. నాలుగు దిక్కులు కలయచూశాడు.

మొల ఎత్తు జొన్నచేను చాటుగా నేను మాటు వేశాను!

చెప్పుతో ఎంచి ఏడేట్లు కొట్టాడు!

పొంచి చూస్తున్న నేను ఆశ్చర్యంలోపడి కొట్టుమిట్టాడాను.

బలవంతుడు అనుకుంటే బలహీనుణ్ణి దయా దాక్షిణ్యాలు లేకుండా కొట్టగలడు చెప్పుతో! కొండెలో విషాన్ని నింపుకొన్న తేలు కంటపడితే చెప్పు చేతికి వస్తుంది. సాగర సమాన మయిన సంసారాన్ని ఈది ఈది ఈసురోమని మిగిలిన మనిషి — నోర్పు నశించిన స్థితిలో ఎవరినీ ఏమీ అనలేకుండా తన చెప్పుతో తన్నే కొట్టుకుంటాడు. ఎవరో ఒకి అశ్వమేధ యాగ నిపుణుడు. పెళ్ళాం మెడలోని తాళితోసహా వోడిపోయాడట. అప్పటికి జ్ఞానోదయం కలిగినట్లుంది. చెప్పుతీసి చెడామడా కొట్టుకొంటున్నాడు. 'ఎందు కయ్యా?' అని అడిగితే 'నోరున్న మనిషిని. నోరులేని జంతువులపై ఆడి వోడిపోతినే! ఇంతకంటే ప్రాయశ్చిత్తమా?'' అని బోరుమని ఏడ్చాడట. బాగానే ఉంది.

అయితే వీటన్నింటికీ విభిన్నంగా అతని చేతను గురించి ఆలోచిస్తూ ఒక పక్క కొరినంతసేపు బుద్ధి వైదొలగింది. తెరువుకొని తేరిపారచూసే సరికి కనుచూపును మించుతున్నాడు. పొలం గట్ల మీద పడుతూ లేస్తూ పోతూనే ఉన్నాడు.

పొట్టి క్కరవేసిన నా ఆశ్చర్యం వెన్నాపోయింది నే నాతని వెంట పడ్డాను!

రెండు పరుగుల దూరంలో కానబావి. కన్ను మూసి తెరిచే లోపుగా అతడక్కడ నిలబడ్డాడు.

కానబావి ప్రక్కనే ఒక పెద్ద మట్టిగడ్డ. ఎప్పుడో కానబావి త్రవ్వినపుడు బావిలోని మట్టిని తీసి ఆ ప్రక్కన పోస్తే — అది కానబావి గడ్డగా పిలబడింది. అ గడ్డ మీద కానుగ చెట్టు. అ చెట్టు మాటులో నిలబడ్డాను. అయితే అతని వైపు ఒక కన్నువేసి ఉంచాను.

అతడు గబుక్కున బోర్లగిల పడ్డంత పని చేశాడు.

ఆ చీకట్లో నేను కన్నులు చింతుకుని తూస్తూ

నవభారత్ వారి
నూతన ప్రచురణలు

మాదిరెడ్డి నవలా వైభవం 1980

1980 లో వెలువడిన నవలల్లో హెచ్చుమంది మెచ్చుకుంటున్న

పాఠకులకు అత్యంత ప్రియతమ నవలారచయిత్రి

మాదిరెడ్డి సులోచన
మహత్తర నవలలు

పత్రికలలో సీరియల్ గాకాక నేరుగా మీ ముందుకు వస్తున్న నవల!

అపురూప - 12-50

తన కుటుంబాన్ని సర్వనాశనం చేసిన వంశంలోని సర్వాలక్షణ సంపన్నుని వివాహమాడి, తన వారిని ఆదుకుని, అపురూపంగా అందరికీ కొండంత వెలుగై నిలిచిన్నీ, తన సౌభాగ్యానికి తానే వెలియైన వో చక్కని చుక్క జీవనరాగానిపంచి — అపురూప.

అమావాస్య చీకటను పారద్రోలే ఈ నెలవంక మీ నెలవంకే!

నెలవంక - 12-50

చంద్రునికి కళంకంలా క్రికెట్ చంద్రునికి క్రీడారంగంలో కీర్తి, జీవిత రంగంలో అపకీర్తి! ఆ రౌడీ చంద్రునికి మరో యువరాణి జతపడి టీ అంటే టీ అంది. ఆ టగ్ ఆఫ్ వార్ పోరాటంలో అలుముకున్న అమావాస్య చీకట్లను ఎవరు ఎలా పారద్రోలి పున్నమి వెన్నెల సరాగాలను పలికించారో "నెలవంక" చదివితే మీరు వోహో ఆహా అనగలరు.

| | | |
|---|---|---|
| సృష్టిలో తీయనిది | - | 15 00 |
| కలహంస | - | 1 -50 |
| అమృత కలశం | - | 10-00 |

అపూర్వ అవకాశం!

పై ఐదు నవలలకు 62—50 రూ. లకు గాను 60 రూ ఎం. వో. ద్వారా గాని బ్యాంకు డ్రాఫ్టు ద్వారాగాని పంపిన, వాటితోపాటు ఉచితంగా మాదిరెడ్డి నవలల్లో మీరు కోరుకున్న ఒక నవలను బహుమతిగా ఇస్తూ పోస్టు ఖర్చులు మేమే భరించి రిజిస్టరు పోస్టులో పంపగలం.

ఈనాటి రచయిత్రులలో అగ్రశేణి నవలా రచయిత్రి

మీ మాదిరెడ్డి మిగతా నవలలకు మా కేటలాగు పరిశీలించండి!

నవభారత్ బుక్ హౌస్. విజయవాడ 520002

ఉన్నావని.

అతడు రెండు చేతులతో పొదివి పట్టుకున్నాడు. గుండెలకు హత్తుకున్నాడు. తల వాలివేశాడు. వల వలా ఏడుస్తున్నాడు.

అతడు కౌగిలించుకుని వలవలా ఏడ్చింది అతనిని వీడి వెళ్ళి పోతున్న మనిషిని కాదు. ఆ చీకటిలో అతని కోసం ఎదురు చూస్తూ ఉండిన ప్రియురాలినీ కాదు.

ఒక బావి దగ్గర ఎగిరి తన్నాడు. అక్కడికీ తృప్తి లేక కారి ఉమ్మాడు.

మరొక్క బావి దగ్గర ఎడమ కాలి చెప్పును కుడి చేతికి తీసుకుని ఎంచి యేడేట్లు కొట్టాడు.

ఇంకొక బావి దగ్గర మనసార కౌగిలించుకుని వలవలా ఏడ్చాడు.

ఎవర్ని?

ఆ బావి గట్టుల మీద బిగించిన కరెంటు మోటార్లను!

ఇంతకూ ఇలా చేసిం దెవరు?

మాదిగి రాముడు.

ఎందుకు చేశాడు?

అదే అంతు దొరకడం లేదు.

నేను ఆలోచిస్తూనే ఉన్నాను. రాముడు హఠాత్తుగా పైకి లేచాడు. భుజం మీది తుండు గుడ్డతో కండ్లు వత్తుకున్నాడు. ఆ కరెంటు మోటారు వైపు కాసేపు జాలిగా చూశాడు. అటుపై గిరుక్కున వెనక్కు తిరిగాడు. గబగబ నడిచి పోతున్నాడు మాది గిండ్ల వైపు!

ఇంటి వైపు వెడుతున్న రాముడిని వాడి ధోరణి అర్థంకాక కాసేపు నింగి వైపు చుక్కల్ని చూస్తూ నిలబడ్డాను.

చీకటి రక్కసి కురులు విరబోస్తే ఆమె తలలోని పువ్వులు చెదిరి అక్కడ ఒకటి అక్కడ ఒకటిగా అంబరంలో తగులుకున్నట్లు మిణుక్కు మిణుక్కు మంటున్నాయి నింగి మీది చుక్కలు! 'పరువ గుట్ట' సమీపంలో పొట్టి నక్కల కూతలు ఉధృతంగా వినిపిస్తున్నాయి.

రకరకాల ఆలోచనలు బుర్రని తొలుస్తున్నాయి.

రాముడు!

నిడుపాటి చెవుల్లో నిగనిగలాడే ఎర్రరాళ్ళ అంటు పోగులు. దట్టమైన కనుబొమల కింద వెడల్పాటి కండ్లు. ఆ కండ్లలో ఎప్పుడూ తొణికిస లాడే చిలిపితనం. గుబురు మీసాలు. ఆడవాళ్ళే అసూయ పడగల పిడికెట్లో ఇమిడని సింహం నడుము రాముడి ఆకారంలో ఏదో ప్రత్యేకత కొట్టవచ్చినట్లు కనిపించేది. వాడి నడకలో హుందాతనం అందాలు పోయేది. వాడిని చూస్తుంటే 'ఏడెట్లా తక్కువ కులంలో పుట్టాడా?' అని సందేహం కలిగేది.

అలాంటి రాముడికి కొంప దీసి పిచ్చి పట్టలేదు గదా?

ఆ ప్రశాంత వాతావరణములో పైరు గాలి సయ్యాట లాడుతున్నా నా ఆలోచనలతో విసు వెనుతులు పోలేదు.

ఆ పాయు కట్టులో ఒక పది పదిహేను గ్రామా! లున్నాయి. ఆ గ్రామాల్లో ఒక నాలుగు గ్రామాల సేద్యం రాముడి మీద ఆధార పడి ఉండేది.

రాయలసీమలో నదీనదాలు లేవు. పెద్ద పెద్ద నదులకు కట్టిన ఆనకట్టలనుండి నీళ్ళు తరలించే ఆలోచన అసలే లేదు. అందువలన రాయలసీమ సేద్యం బావులమీద ఆధారపడి ఉంటుంది.

తొలి కోడి కూసేవేళ కాడ మోట కట్టి నాలుగు జాముల పొద్దెక్కేదాక 'రావన్న రావో!' అని మోట తోలితేనే మడికి తడి నడుతుంది. మోటాకు తోలు బాన అవసరం. ఆ తోలుబానను కుట్టి దాని జీవిత కాలమంతా 'రిపేర్' బాధ్యతల్ని వహించడానికి రాముడు అవసరం. అందుకే ఆ నాలుగు గ్రామాల కింద సేద్యానికి రాముడికీ తీయ పెట్టలేని సంబంధ మున్నది.

"రావుడు! తొండం అడ్డానికి సినిగి పొయ్యిందిరా! మడికి తడిబడి రొండు నాళ్ళయ్యింది. ఈ పొద్దన్నా తడి సరిపోతుందనుకోని తొలి కూసే కూ యాళ కాడ తీసే రాళ్ళ కాలవ కాడనే తెల్లారింది బతుకు సీకు పున్నె వుంటుంది. లెయ్‌రా!" అని ఒక సన్నపాటి రైతు ఇంటి ముందు నిలబడి బతిమాలుతూంటే—

"ఒరే!రావుడూ! నిన్నగాక మొన్న కుట్తివి గదరా! నీ యమ్మా బడవా! తొండందారితొండానిది. బాన దారి బానదయింది. లేచి రారా! ఈ పొద్దనంగానే తిరుగుడు కపిల కట్టి! ఇద్దరు మణుసులు. రొండు కాండ్ల ఎద్దులు దండగై పాయ!" అని ఒక కలిగినతడు పిలుగెత్తి బావి దగ్గర నుండే అరుస్తూంటే—

"రావన్నా! ఈ పొద్దు బాయిలో సంతు పొయ్యిందంటే మళ్ళీ మూన్నాళ్ళకు. ఇప్పటికే పైరు వరటక పోతా ఉంది. రొండు కుట్లుట్లయేసిపో! నీకు ధరమ్ముంటుంది" అని ఇంకొక్క రైతు అడుక్కుంటూంటే—

"ఇంతమంది ఇంటి ముట్టూ సేరి అరస్తా ఉంటే సెవుల్లో సెళ్ళేవన్నా మొలిసినాయా! మొగోడి కింత పిలుమాలిక పనికిరాదు! పాలు మాలి తివా? బయిసారితివా?' అంటారు పెద్దోళ్ళు. లెయ్! లెయ్యే!" అని రాముడి పెళ్ళాం లచ్చిమి పోరు పెండుతూంటే—

"దినవ్వూ సచ్చే వోడికి యేడ్చేవోళ్ళవురోసే! సొలుగానుండు!" అని కసురుతూ లేచి పోబోతున్న లచ్చిమిని ఒక చేత్తో పొదివి పట్టుకుని మలి కోడి కూసే వేళకాడ నులక మంచం మీద వత్తిగిలి పడుకునే రాముడు—తొలి కూడి కూతకు ముందే ఇలా బావి బావి దగ్గర కరెంటు మోటార్లతో కలబడుతున్నాడంటే నా సందేహానికి సమాధానం దొరకలేదు.

అదే ఆలోచిస్తున్నాను!

అంతలోనే కానబావి పంపు సెట్టు దగ్గర కరెంటు దీపం వెలిగింది. అదిరి పడ్డాను. అసలు నేను వచ్చిన పని మరిచి దారిన పొయ్యే జగడం ఇంటిదాక అన్నట్లుగా రాముడిని గురించి ఆలోచిస్తున్నాను.

ఎవరో ఎప్పుడో ఉద్యోగం పురుష లక్షణమన్నారు. ఇప్పుడా మాటంటే పైట చెరగు తీసి నడుముకు బిగించి 'ఏదీ! ఇంకొక్కసారి అనండి ఆ మాట చూద్దాం' అని సవాల్ చేస్తారు సోదరీమణులు. ఆ రోజుల్లో ఈ మాత్రం ఎదిరించే వాళ్ళు లేరు కాబట్టి ఈ పురుషుడికి ఉద్యోగప్రాప్తి జరిగింది. దాంతో పుట్టి పెరిగిన వూరు విడిచి పెట్ట వలసి వచ్చింది.

వూరు గాని వూళ్ళల్లో ఉద్యోగ బాధ్యతలు పిల్లల చదువులు. ఆర్థిక ఇబ్బందులు. ఆ పల్లెటూళ్ళో పొద్దు పొమ్మన్నా పోదు' అన్న శ్రీమతిగారి ముద్దు ముద్దు మూతి విరుపులు ఏ మూడు నాలుగేళ్ళకు ఒకసారి కానీ మా వూరికి రావడానికి వలను పడేది కాదు.

నేను వచ్చి నాలుగు రోజు లయింది.

"ఒరే అబ్బోడా! ఈ కరంటు రావన్నా వచ్చింది కానీ దినవ్వూ జాగారమయ్యి పొయ్యింది రా బతుకు. ఎప్పు డొస్తుందో? ఎప్పుడు పోతుందో? ఆ కరంటు యిడిసి పెట్టే వోడికికూడా తెలిసి యేడ్చే టట్టుగా లేదు. ఈ వూటట్టమడికి తడేసి రారా!" అన్నాడు పాలు మాలి మా అయ్య.

నిజమే! ఆ పల్లెల్లో కరెంటు లేని దినాల్లో రైతు జీవితం నియమబద్ధంగా కొనసాగేది. ఎప్పుడు మోటకట్టితే ఎంత పొరుదల జరుగుతుందో అతడికి తెలుసు. అందుకే అనుకున్న వేళకే లేచేవాడు. అంత వరకు ఆదమరిచి నిద్ర పోయ్యేవాడు. అతడు నిద్ర లేచేది తొలి కోడి కూసే వేళ కాడ కావచ్చు. మలి కోడి కూత వేళ కావచ్చు. ఎండ చల్లబడినాక నాలుగు జాముల పొద్దుకూడా కావచ్చు. కానీ ఇప్పుడతనికి అయోమయ స్థితి ఏర్పడింది. కంటికి వత్తి వేసుకుని రాత్రంతా జాగరణ చేయవలసిందే! లేకుంటే చేతికి వచ్చిన పైరు నోటి కందదు.

నిజంగా సిగ్గు పడవలసిన విషయం. రైతు దేశానికి వెన్నెముక వంటివాడు. వాడు మేడి పట్టక పోతే దేశం 'ఆకలో' అని అల్లాడి పోతుంది. అయితే పెద్ద పెద్ద పట్టణాల్లో పెద్ద పెద్ద మనుష్యులకు ఒంటిమీద చెమట పడుతుందని. పెద్ద పెద్దమనుషులకు ఒంటిమీద చెమ్మట పటడం దేశానికి క్షేమకరం కాదనీ తలపోసిన ప్రభుత్వం 'ఏర్‌కండీషన్ల'ని ఎలక్ట్రిక్ ఫ్యాన్లని ఎడతెరిపి లేకుండా పనిచేయిస్తూ ఉంది. రైతును మాత్రం చిన్న చూపు చూసింది.

ఆలోచించుకుంటూ మా బావి దగ్గిరికి చేరాను.

మోటవొక్కాను. పాతాళగంగ ఉరుకులు పరుగుల మీద పంపు ద్వారా పైకి వచ్చి పడుతూ ఉంది. కాలువలో వయ్యారాలు పోతూ సాగిపోతూ ఉంది. తెల్లటి నురుగులు కక్కుతూ సన్నటి కాలువలో వయ్యారాలు పోతున్న జలకన్య—కోప మొచ్చిన నాగ కన్యను తలపింప చేస్తూ ఉంది. మడవ అడ్డు తిప్పి మడికి నీళ్ళు పెట్టాను. ఆ కయ్య పారేదాక చేయ వలసిన పనంటూ ఉండదు.

మళ్ళీ మాదిగ రాముడి మీద ముసురుకొంటున్నాయి ఆలోచనలు.

ఆ నాలుగు పల్లెల్లో ఒక వంద కడపకు పైగా ఉంటుంది. అందులో మహాడుం ముప్పాతిక అంతో ఇంతో బావుల కింది సేద్యంతో బ్రదికే వాళ్ళు! వీళ్ళందరికీ రాముడు లేకుంటే దినగండం నూరేండ్లాయువు!


మలికోడి కూసే వేళ కాడ మత్తుగా నిద్ర లేస్తాడు రాముడు, గుక్కెడు పీళ్ళు వొట్లో పోసుకొని పుక్కిలించి ఉమ్మేస్తాడు. ముంతడు నీళ్ళతో మూతి తుడుచుకొంటాడు. పంచెకుబావ

VENUS TUTORIAL COLLEGE
39, Usman Road, Madras-17.
ఆంధ్రా మెట్రిక్యులేషన్
ఇంటరు
(ఇంగ్లీషు, తెలుగు మీడియంలు)
(oral/postal)
బాలికలకు ప్రత్యేక తరగతులు
ప్రాస్పెక్టస్ : రు. 2 (M.O.)
Dr. Y. RAMOJI RAO, Principal
M.A., M.Ed., Ph.D.

ఉచితం! ఉచితం!!!
తెల్ల మచ్చలు
మా చికిత్స ప్రారంభించగానే మచ్చల రంగులో మార్పు వస్తుంది. పరీక్షించి మా మందు ఎంత పని చేస్తుందో చూడండి. రోగి వివరాలు వ్రాసి ఉచితంగా ఒక ప్యాకెట్ మందు పొందండి.
LALIT AYURVEDIC PHARMACY (AW)
P.O. Katri Sarai (GAYA)

డా॥ పి. వి. కె. రావ్, B.A.

సెక్స్ స్పెషలిస్ట్
(వైద్య విద్వాన్ - వైద్యాచార్య)
వివాహము వాయిదా వేయ నవసరము లేదు. దురభ్యాసములవలన కలిగిన సరములబలహీనత, సుఖవ్యాధులకు ఆయుర్వేద చికిత్స. పోస్టు ద్వారా కూడ చికిత్స కలదు ...
రావుస్ క్లినిక్,
టి.బి.రోడ్, తెనాలి. ఫోన్: 700.

వాయిదాల మీద ట్రాన్సిస్టర్లు

ఎగుమతి నాణ్యత గల, శక్తివంతమైన నేషనల్ డిప్లొమాట్ 4 బాండ్స్, ఆరు ప్రపంచ ట్రాన్సిస్టర్‌ను ఇప్పుడు నెలసరి రూ 10/—ల సులభ వాయిదాల మీద తెప్పించుకొనండి. వెల రూ 225/—లు. రెండు సంవత్సరముల గ్యారంటీతో ప్రతి పల్లెలోను, బస్తీలోను మీ ఇంటికి పంపబడగలదు. నేడే మీ ఆర్డరును ఇంగ్లీషు లేక హిందీలో మాత్రమే పంపండి.
MODERN ELECTRONICS (WAP)
10253, Marakpura,
Karol Bagh, NEW DELHI-5

తిరిగించుకొని బయలుదేరతాడు.

రాముడు ముందు పోతూంటే — కనీసం ఇద్దరు ముగ్గురు రైతులు వెంట పడవ వచ్చేందే!

ఆ నాలుగు పల్లెల కింద ఉప్పు పలబ్బ బావుల దగ్గరికి పీధిగా వెళ్ళతాడు రాముడు. ఒక బావి దగ్గర ఒడ్డానికి చివిగిన తొండానికి కుట్లు వేస్తాడు. మరొక్క బావి దగ్గర చిల్లులు పడ్డ బానను సరి చేస్తాడు. ఇంకొక బావి దగ్గర తొండానికి 'ఉంగటాలు' తెగిపోతే కుట్టుతాడు. అంతలో ఇంకొక్క బావి దగ్గర నుండి పిలుపు వస్తే వెళ్ళతాడు. పొద్దు మధ్యాహ్నం వరకు ఆ బావిదగ్గర నుండి ఈ బావికి ఈ బావి దగ్గర నుండి ఆ బావికి పిలిచిన చోట నిలువకుండా తిరుగుతూనే ఉంటాడు.

పద్దివేళకు ఎక్కడో ఒకబావి దగ్గర ఎవరో ఒకరు అప్యాయంగా చద్ది పోస్తే తాగుతాడు. ఒక బావి కింద మిరప తోటలో అన్ని మిరప కాయలు మరొక్క బావి కింద వంగ తోటలో కాసిని వంకాయలు — గీత పక్కనైన రాముడి చేతికందుతాయి. మాపాట భుజాన వ్రేలాడుతూండే పొద్దు నడినెత్తికెక్కేటప్పటికి ఇంటి ముఖం పడతాడు.

నాకు బాగా జ్ఞాపకముంది. అవి నా చిన్న నాటి రోజులు. చెప్పులు తొడుక్కుని నడవడమంటే ఏనుగు నెక్కినంత సంబరం. అవుప్పుడు కాస్త తీరాలంటే రాముడే శరణ్యం. కాళ్ళరిగేటటు ఎన్నిసార్లు తిరిగినో రాముడింటి చుట్టూ!

ఒకసారి వెళ్ళితే రెండు ముద్దలు బెల్లం తెమ్మనే వాడు. బెల్లానికి మంచి ధర పలికే వరకు సాధా అంతవరకు బెల్లాన్ని నిలువ చేస్తుంటారు. చేస్తుంటారు. పెద్దపెద్ద బుట్టల్లో నింపి పైన దట్టంగా వరికసవు పరచి దానిపైన దట్టంగా పేడతో అలుకుతారు. ఇక ఆ 'సీలు'ను ఊడ తీయడం తరము కానిపనికానింటివాడుక కని కొంత బెల్లాన్ని కడవల్లో దాని దొంతరలు పెడతారు. అమ్మ కంట బడకుండా ఆ బెల్లం ముద్దలు రాముడికి చేరవేయడం—అబ్బో! తలచుకొంటే గుండెలు జలదరిస్తాయి. బెల్లంముద్దలు పైకిపో అందుకొన్న రాముడు. 'రేపొచ్చెయ్!' అంటాడు. ఆ మరుసటి రోజు వెళ్ళితే — నా చెప్పులు కుట్టబోయ్యే చర్మాన్ని — దాని నాణ్యతను అనర్గళంగా వివరిస్తూ ఎట్లయినా ఒక వీసెడు ఎర్రగడ్డలు తెమ్మనేవాడు. అవి కూడ అందచేసి ఎంతో ఆశగా ఆ మరునాడు వెళ్ళితే — 'అబ్బ తోడు చిన్నబ్బా! పులుసులేకంత చింతపండు లేదు. ఒక్క పరుగులో వచ్చెయ్! ఇక చూసుకో రేపొద్దున్నే నీ చెప్పులు నిగనిగలాడతా ఉంటాయ్!'' అనే వాడు.

నిజంగా ఆ చెప్పుల కోసం వాడు పెట్టిన తిప్పలు తలంపుకు వస్తే ఇప్పటికీ నాలో నేను నవ్వుకొంటుంటాను!

ఇక ఫలిత కాలం వస్తే రాముడు వాడి పెళ్ళాం అచ్చివి ఇద్దరు కళ్ళాల మీద పడేవాళ్ళు. కళ్ళాల్లోని వరాల్లా వయ్యారమే వగలు పడుతున్నట్లు ఏ కళ్ళం దగ్గర చూచినా వాళ్ళు గానే కనుపించే వాళ్ళు. రాముడు వృత్తికి బదులుగా రైతులు ఫలిత కాలంలో 'మేర' ఇస్తారు. ఆ 'మేర'వసూలు చిత్రంగా ఉంటుంది. ధానికి కొలత లేదు. తూనిక అసలే ఉండదు. వాళ్ళు మొయ్యగలిగినంత మోసుకొని పోవచ్చు. నెత్తి మోతకు మితిగా వాళ్ళ నెత్తికెత్తి మొయ్యలేక వాళ్ళ పడ్డి నీలుగుతూంటే రైతులు ఆనందంలో పొంగిపోయే వాళ్ళు!

రాముడి జీవితం ఆ పల్లెయుల జీవితాలతో ముడిపడి ఎంతో ముచ్చటగా కొనసాగుతూ ఉండేది!


మీకుపయోగించేవి

కుటుంబంలో ఎవరికే రోగం వచ్చినా కంగారుపడే పనిలేదు. బిడురకాల ప్రఖ్యాత వైద్యులు, ప్రతి రోగానికి, ఇంగ్లీషు, ఆయుర్వేద, హోమియో, ప్రకృతి, మూలికా మందుల వివరాలు అందరికి తెలిసేలా "ఐదువైద్యవిధానాలు" అనే తెలుగుపుస్తకంలో వ్రాశారు. అవన్నీ షాపుల్లో దొరికే మందులే. 427 రోగాల విముక్తి మార్గాలున్నాయి. వెల రూ. 16. మాత్రమే.
ఆహారవైద్యము:- మన ఆహారాల్లో మందులు సహజంగా ఉన్నాయి. ఏరోగానికే ఆహారం తినాలో, ఆ రోగాలను నయం చేసుకొనే మార్గాలున్నాయి. ధర రూ. 10.
మూలికావైద్యము:- ఇంట్లో దొరికే మిరియాలు, జీలకర్ర, అల్లం వగైరా మూలికలతో ఏ రోగానికేది ఎలావాడాలో మూలికావైద్యులు వివరించారు. వెల రూ. 10.
పోస్టుఖర్చు రూ. 4 అదనం. ఏ రెండైనా లేక అంతకు మించి ఒకేసారికొంటే, పోస్టు ఖర్చులు ఉచితం. దేశసేవ ప్రచురణలు, 5/3 ఆర్.టి. పంజాగుట్ట కాలనీ, హైదరాబాదు-4 కు వ్రాస్తే మీక్కావలసినవి వి.పి. పోస్టులో పంపబడును.





S 801 Tel
కేమెల్ సిరా
ఆరు ఆకర్షణీయమైన రంగులలో—
బాగా ప్రవహిస్తూ, అందంగా,
చక్కగా రాసేందుకు కేమెల్ సిరా.



బాధారహిత ప్రకృతిసిద్ధమైన ఆరోగ్యము మీదే!
స్త్రీల బాధలు ప్రత్యేకమైనవి
లోధ్ర
75 సంవత్సరములకు పైగా
సుఖజీవనమునకు
లోధ్ర టానిక్ ను
వాడిన స్త్రీలు ఎందరో!
ఉచిత వైద్య సలహాకు
ఈ క్రింద పేర్కొనబడిన విలాసమునకు
ఈ కూపన్ను పూర్తిచేసి మీ జాబుతో పంపండి.
పేరు:
విలాసము:
PIN


కేసరి కుటీరం (ప్రైవేట్) లిమిటెడ్ రాయపేట, మద్రాసు-14
ఏజంట్లు: సీతారామ జనరల్ స్టోర్స్ ఏజన్సీస్ ... — సికింద్రాబాద్ —

అలాంటి రాముడి ప్రవర్తన వింతలో వింతగా తోచింది!

కరెంటు మోటారు 'గీ' పెడుతూనే ఉంది. గుక్క పట్టిన పిల్లగుబంటిలా పాతాళ గంగ పైకి ఎడుతూనే ఉంది. ఒక కయ్యి పారితే మరో కయ్యికు మడవ తిప్పి నీళ్ళు పారిస్తూనే ఉన్నాను. వీటితో కలిసి రాముడి మీది ఆలోచనలు కూడా సాగుతూనే ఉన్నాయి.

తూర్పున తెలవొగురుతూ ఉంది. వూర్లి ముందర చింత చెట్ల మీద కాకులు గోల చేస్తున్నాయి. కాని బావి కానుగ చెట్టు మీద కొంగలు నిమ్మళంగా పైకెగురుతున్నాయి. పొలాల్లో అప్పటికే మడకలు కట్టిన రైతులు ఎద్దుల్ని అదలిస్తున్న అరుపులు చెవిని పడుతున్నాయి. కడపటి కయ్యికు నీళ్ళు బెట్టి నీళ్ళు కలుసు కొన్నాయో లేదో? అని నాలుగు మూలలు చూడ డానికి గనిమల మీంద నడుస్తున్నాను. 'టపీ!'మని ఆగిపోయింది కరెంటు. మరో పది నిముషాలు కరెంటు ఉండి ఉంటే కయ్యిలు కలుసుకునేది. అదెప్పుడొస్తుందో! ఎప్పుడు పోతుందో తెల్దురా! అన్న మా అయ్య మాటలు నా కిప్పుడు బాగా అర్థమయ్యాయి.

ఇంటికి వచ్చి ఇలా నడుం వాల్చానో లేదో రాత్రంతా నిద్రలేని కారణంగా బాగా నిద్రపట్టేంది.

"ఒరే! అబ్బోడా! ఒక రేత్రికే యిట్టయ్యిరవదాకా నిద్రబోతే యింక బతుకులు తెల్లారినట్టే! లెయ్‌రా! లెయ్!" మా అయ్య అన్న మాటలతో ఎగిరిపడి లేచాను. లేచి చూస్తే అప్పటికే నాలుగు బార్ల పొద్దెక్కింది.

గబగబ నాలుగు ముంతల నీళ్ళతో ఒళ్ళు కడుక్కొన్నాను. గడ్డపెరుగుతో అమ్మ పెట్టిన అంత పెద్ద బువ్వ తిన్నాను. నేను వచ్చి అప్పటికే నాలుగు రోజులయినా కూత దూరంలో ఉన్న నా చిన్న నాటి మిత్రుణ్ణి చూడడానికి వలనుపడలేదు. అందుకే బయలు దేరాను.

మా వూరికీ ఆ వూరికీ మధ్య దూరం మూడు కిలోమీటర్లకు మించదు.

ఒకప్పుడు అది బండి బాట!

ఎగుడు దిగుళ్ళతో చిట్టా పల్లాలతో ముండ్ల పొదలతో నిండి ఉండేది. కాలుదీసి కాలు బెట్టడ మంటే మహా యాతనగా ఉండేది. ఇప్పుడా ముళ్ళ పొదలన్నీ కొట్టిపారేశారు. ఈ పక్క ఆ పక్క మట్టిని కొట్టి పోసి మిట్ట పల్లాలను చదును చేశారు. ప్రభుత్వం చేపడుతున్న గ్రామాభి వృద్ధి కార్యక్రమాల ఫలితం కాబోలు! అని ఆలోచిస్తూ ఆ బాట మీద నడుస్తున్నాను.

"ఏం సిన్నబ్బా? ... ఎప్పు డొచ్చింది? ... అంతా బాగుండారా నాయనా!"

మాట చెవిని బడటంతో నిలబడి 'ఎవరా?' అని కలయజూశాను.

ఎదురుగా మాదిగ రాముడు.

నెత్తి మీద మట్టి తట్ట ఉంది. వళ్ళంతా 'పుల్లటునమ్మ' నిండుకొంది. మొగంలో మునుపటి కళ వెతికినా కనిపించడం లేదు. బుగ్గలు సొట్ట బడ్డాయి. కండ్లు బాగా లోతుకుపోయి నిరాశ నిస్పృహలకు ఆశ్రయమిస్తున్నాయి.

కాసేపు కన్నార్పకుండా ఆశ్చర్యంగా వాడివైపు చూస్తూ నిలబడిపోయాను. నా ఆశ్చర్యం రాముడికి అర్థమయినట్లుంది.

"ఏం జెయ్ మంటారు సెప్పండి సామీ! ... ఈ కరెంటు రానన్నా వచ్చింది. మోట కట్టే వాడుడేలేక పాయ! ... మా బతుకు లిట్లా మట్టిపాలాయ. ఇంటిల్లిపాదీ వచ్చి పొద్దు సందేళదాక ఈ మట్లో పొరకలాడితే పొట్ట కంత గెంజి దొరికేది గగనమై పోతా వుంది. పోయిన రోజు లింక దొరొయ్యేది లేదు నాయినా!"

రాముడి గొంతు పూడుకు పోయింది!

ఇప్పు డర్థమయింది నాకు. కరెంటు మోటార్ల మీద వాడి అక్కసు!!

కడపదాటి కాలట్లా పెట్టని రాముడి పెళ్ళాం లచ్చిమి పారతో మట్టిని తట్టల కెత్తుతూ ఉంది. పెండ్లికి ఎదిగిన ఒక కుర్రవాడు గడ్డపారతో మట్టిని కుళ్ళగిస్తున్నాడు. వాడికంటె ఒకటి రెండేళ్ళు చిన్నదిగా ఉండవచ్చు. ఇంకొక అమ్మాయి రాముడితో కలిసి మట్టి మోస్తూ ఉంది. బహుశా వాడి బిడ్డలేమో!

సముదాయింపుగా రాముడితో రెండు మాటలు పలకవలె ననుకున్నాను.

"ఎవుర్రా అక్కడ మీటింగి పెట్టేంది? ... మాదిగ రావుడేనా? నాకు దెల్సు! వాడెప్పుడూ అంతే!" పనికి ఆహార పథకంలో ఆ మట్టి బాటను వేయిస్తున్న కాంట్రాక్టరు గోలపెడుతున్నాడు.

"గెంటల తరబడి ఇంటింటి ముందల నిలబెట్టి రైతుల్ని — అవ్వి ఆ రోజులు. ఇప్పుడు నిమిశం నిలబడితే ఆ అయ్య కసురుకుంటుంటాడు—ఇవి ఈ రోజులు. ఏంజేద్దాం బాబూ! వస్తా" అంటూ రాముడు తన పనిలో తాను లీనమయ్యాడు.

"ఎవురక్కడ మీటింగు పెట్టేంది? మాదిగ రావుడేనా?" అన్న కాంట్రాక్టరు మాటలు సూటిగా నా గుండెల్లో దిగాయి. అడుగు మందకొడిగా ముందుకు పడింది.

రాముడి వృత్తి మారింది.

అయినా వాడు యింకనూ మాదిగ రావుడే!

ఒకప్పుడు వృత్తులకోసం కులాలు ఏర్పడ్డాయి. మారుతున్న సమాజంలో మారిపోతున్న నాగరికతలో వృత్తులుఅడుగంటి పోతున్నాయి. అయినా కులాలు మాత్రం నిలబడి పోయాయి.

ఆలోచిస్తూ వూరి ముందరికి వచ్చాను.

వూరి వెల్లువ పారి సారవంత మయిన పొలాలు సస్యలక్ష్మి నయఘ్యాటలతో కనుల పండువుగా ఉన్నాయి. ఆ పొలాల మధ్య నిటారుగా నిలబడి ఉన్నాయి సర్వే రాళ్ళు! ఈ సర్వే రాళ్ళనే 'నెంబర్రాళ్ళు' అంటారు. ఇది నా పొలం! ఆది నీ పొలం!!" అని హద్దులు నిర్ణయించేదీ నెంబర్రాళ్ళు!

ఈ నెంబర్రాళ్ళుపొలాలను వేరుచేస్తున్నాయి కులాలు మనుష్యులను వేరు చేస్తున్నాయి!!!

'ఈ నెంబర్రాళ్లే లేకపోతే?" నా మనస్సులో పొడసూపిన సందేహానికి సమాధానంగా యేమో నెంబర్రాళ్ళు విరగబడి నవ్వుతున్న ట్లున్నాయి! ✻


. గృహాలంకరణ

మీ గృహములను ఆధునిక రంగులతో అలంకరించుటకు నవ్‌రంగ్ కోట్స్ వారిని సంప్రదించండి. సినిమా థియేటర్లు, షో రూంలు, హోటళ్ళు, బిల్డింగులు, ఫ్యాక్టరీలు వగైరా వగైరాలకు పేరు పొందిన పెయింటింగ్ కంట్రాక్టర్లు

**NAVRANG COATS,**

Decorators & Painting Contractors,
1-1-379|184, Ashok Nagar Road,
Jawaharnagar, Hyderabad-500020
Phone: 61242 Grams:NAVCO Hyd

మీకు బేబి/బాబు కావా




[illegible] చికిత్సలు [illegible] చెందిన సోదరీమణులు అనేకులు మా సలహాలచే సంతానవతులయి ఇచ్చిన యోగ్యతాపత్రములు కలవు. స్త్రీ పురుష వంధ్యాదోషనివారణ నిపుణులు ఉచిత వివరములకు

**శ్రీ నాగార్జున మూలికకుటీరం**

రెల్వే స్టేషన్ వద్ద, రామాలయం వీధి,
తెనాలి - 2

వాయిదాల మీద ట్రాన్సిస్టర్లు



ఒక సువర్ణావకాశం. శక్తివంతమైన ఎ/సి—కమ్—బ్యాటరీ 4 బాండ్ల అఖిల ప్రపంచ మహారాజా ట్రాన్సిస్టర్ సరికొత్త నమూనా, మ్యూజికల్/ డబ్బింగ్ లైటుతో ఇప్పుడు నెలసరి రూ 10/—ల సులభ వాయిదాల మీద లభిస్తున్నది. 2 సంవత్సరముల గ్యారంటీ. వెల రూ 295/— వ్యక్తి హామీ మీద. ప్రతి పల్లెకు, బస్తీకి పోస్టు పార్సెల్ ద్వారా పంపబడగలదు. నేడే ఇంగ్లీషులో ఆర్డరివ్వండి.

**MAHARAJA ELECTRONICS (AP)**
Arjun Nagar, Yusaf Sarai,
NEW DELHI-110 029.